నైట్ విజిల్ విజయవంతం: సీపీఐ(ఎం),సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల

నైట్ విజిల్ కర్యాక్రమం విజయవంతమైయ్యిందని సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు తెలిపారు. జడ్చర్ల పట్టణంలో ఈరోజు రాత్రి 8:30 గంటల నుండి 12 గంటల వరకు నైట్ విజిల్ రాత్రి కేక కార్యక్రమం జడ్చర్ల నేతాజీ చౌరస్తా లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మికులందరూ రాత్రివేళ ప్రజలను మేల్కొపాలని అనే నినాదంతో ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. ప్రైవేటీకరణను ఆపాలన్నారు. అదేవిధంగా స్కీం లను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో ఉన్న హమాలీలకు సమగ్ర చట్టం చేసి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, తెలుగు సత్తయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్, వాస్య బేగం ,సాయిలు, కృష్ణ, జయ రాములు, మురుగన్, నాగరాజు ,మల్లేష్, సుందరమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

1

బుధవారం 16 ఆగస్టు 2023



బైకు ఆటో ఢీ : ఇద్దరికి గాయాలు

మిడ్జిల్ : బైకును ఢీ కొట్టిన ఆటో ఇద్దరు ఒరిస్సా కార్మికులకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై రాములాల్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఇద్దరు కార్మికులు మితిన్ మాలిక్ ,దీపక్ మాలిక్ ఊరుకొండ మండలం నాగర్ కర్నూల్ జిల్లాలోని సూర్యలత జిన్నింగ్ మిల్లులో కార్మికులుగా పనిచేస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సూర్య లత జిన్నింగ్ మిల్ నుండి జడ్చర్లకు వస్తుండగా మండల కేంద్రంలోని చౌరస్తాలో మిడ్జిల్ ఊర్లో నుడి వెంకటేష్ టాటా ఏసీ ప్యాసింజర్ ఆటో వచ్చి బైకును ఢీకొట్టడంతో బైక్ ప వెళ్తున్న ఇద్దరు కార్మికులుకు తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ తెలిపారు. ఆటో డ్రైవర్ వెంకటేష్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సాగు సఫలం...

సర్కార్ విజయం

- వ్యవసాయ రంగానికి పెద్దపీట
- శరవేగంగా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పనులు
- రాష్ట్రంలో సమర్ధవంతమైన పాలన
- ప్రభుత్వ రంగ సంస్థలన్నీ బలోపేతం
- 77వ స్వతంత్ర దినోత్సవ ఉత్సవాలలో మంత్రులు









నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతీనిది

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత దివాలా తీసిన సాగును సఫలం చేసిన ఘనత బీఆర్ఎస్ దే. రైతుబంధు బీమా పథకాలు రైతులకు భరోసా కల్పించాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సాగు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తిచేసుకుని ఆగస్టు చివరి నాటికల్లా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ బలోపేతం చేసి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలబెడతామని జిల్లా మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్ చీఫ్ విప్ గువ్వల బాలరాజ్ దీమా వ్యక్తం చేశారు. వనపర్తి లో నిరంజన్ రెడ్డి గద్వాలలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు నారాయణపేటలో సునీత లక్ష్మారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రైతుబంధు డబ్బును మొదటి నుండి 219844 మంది రైతులకు రూ.1917 కోట్లు జమ చేశారు. భీమా ద్వారా 3971 మంది రైతులకు ఒక వంద 95 కోట్లు అందజేశామన్నారు. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ... అనేక రంగాలలో జాతీయపరంగా వస్తున్న అవార్డులే అభివృద్ధికి గీటుగాయని ఆయన దీమా వ్యక్తం చేశారు. దళిత బంధు కార్యక్రమం ద్వారా ప్రతి పేద కుటుంబానికి 10 లక్షల నగదు ఇవ్వడమే గాక ప్రభుత్వ సహకారంతో రక్షణ నిధిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద వంగూరు మండలం చారగొండ లో 1407 దళిత కుటుంబాలకు 140.70 కోట్లను వివిధ యూనిట్ల కోసం అందజేశామన్నారు. నాలుగు నియోజక వర్గాలలో ఇప్పటివరకు 300 మంది లబ్ధిదారులకు 30 కోట్లకు పైగా ఇచ్చినట్లు తెలిపారు. సాగు భూమి లేని దళిత కుటుంబాలకు నాగర్ కర్నూల్ జిల్లాలో 15 కోట్ల 97 లక్షలతో 198 మంది లబ్ధిదారులకు 371 ఎకరాలను అందజేశామన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా సొంత జాగా ఉన్న పేదలకు 3 లక్షల చొప్పున అందజేస్తామని ఆయన అన్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు వేల చొప్పున దళిత బందు ఇస్తున్నట్లు తెలిపారు.



52, 708 మంది గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టం 2020 అనుసరించి ధరణి పోర్టల్ ద్వారా భూ రికార్డులను ఆన్‌లైన్‌లో చేశామని గుర్తు చేశారు.333540 డిజిటల్ సంతకము చేయడం జరిగిందన్నారు. రైతుబంధు ద్వారా రెండు లక్షల 88 వేల మంది రైతులకు 3521 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిం దన్నారు. నూట నలభై మూడు రైతువేదికలను నిర్మించుకున్నామని తెలిపారు. ఐదు లక్షల నలభై రెండు వేల ఎకరాలలో రైతులు వివిధ రకాల పంటలను సాగు చేసుకున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల దవఖాన నిర్మాణానికి 116 కోట్లు మంజూరు చేయించామన్నారు. నర్సింగ్ కాలేజీకి నాలుగు కోట్ల 35 లక్షల రూపాయలు విడుదల చేశామన్నారు. జిల్లా పరిషత్ అటవీ మార్కెటింగ్ పౌరసరఫరాలు విద్య వైద్యం తదితర అనేక రంగాలను నేడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ముందుగా పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు నిర్వహించిన శకటాలను ఆయన తిలకించారు.

అలరించిన బాల బాలికల నృత్యాలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ లో త్రివర్ణ పతాకం ఎగురవేసిన అనంతరం బాల బాలికల నృత్యాలు ప్రజలను అకట్టుకున్నాయి.





ఉత్తమ సేవలు అందించిన వారికి సత్కారాలు

ప్రభుత్వ శాఖలలో నిబద్ధతగా పనిచేసిన ఉద్యోగులకు సన్మానాలు సత్కారాలు నిర్వహించారు. ముఖ్యంగా ముఖ్యంగా దేశ స్వాతంత్రం కోసం పనిచేసి అసువులు బాసిన వారిని స్మరించుకున్నారు. 77 ఏళ్ల తంత్ర దేశంలో ఇంకా పేదలకు స్వతంత్ర ఫలాలు అందలేదని వాటికోసం మనం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు.



ఏఎన్ఎంలను యధావిధిగా పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఏఎన్ఎం లను ప్రభుత్వం యధా విధిగా పెర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ అండ్ హెల్త్ లో పనిచేస్తున్న ఏఎన్ఎమ్స్ తదితర కేటగిరీల వారు గత 20 ఏళ్లుగా మెడికల్ అండ్ హెల్త్ లో వివిధ రకాల సేవలు ప్రజలకు అందిస్తున్నారని వారు తెలిపారు. వారిని యధావిధిగా పర్మినెంట్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నేటి నుండి సమ్మెలో ఉన్నట్లు వారు తెలిపారు. తక్షణమే నోటిఫికేషన్, పరీక్షలు రద్దుచేసి యధావిధిగా వారినందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి సంఘంతో చర్చలు జరిపి యధావిధిగా విధుల్లోనీ వున్న వారిని పర్మనెంట్ చేయాలని. అంతవరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేహా, సీఐటీయూ నాయకులు రాజ్ కుమార్, శ్రీలత,మంజుల, వాసవి, శ్రీలత, బుజ్జి, స్వప్నసునీత పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవ తెలంగాణ - బాలానగర్

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి 50 సంవత్సరాలు ఉంటాయిమృతి చెందినట్లు బాలానగర్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. శవాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు



నవతెలంగాణ - మహమ్మదాబాద్

గ్రంథాలయాలు విజ్ఞాన బాండా గారాలు సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి, ఎంపీ టీసీ కోట్ల రాములమ్మ అన్నారు. మండలంలోని గాదిర్యాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లి విద్యార్థులు చదువుకుంటే విజ్ఞానాన్ని సంపాదించుకుంటూ ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి హజి, శీలం హనుమయ్య, ఇరివింటి అంజిలయ్య, చౌదరి చిన్న బుగ్గయ్య, గోవిందు కృష్ణయ్య , కోట్ల రాములు,కేఎచ్ వెంకటయ్య,గాజుల శ్రీనివాసులు,బచ్చనొల్ల సురేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు పై చర్యలు తీసుకోండి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ పోలీసులపై అనుచిత వాక్యాలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులు అసోసియేషన్ వారు ఖండించారు. ఈనెల14 న గాంధీభవన్ లో పార్టీ మీటింగ్ లో మాట్లాడుతూ జిల్లా పోలీసులను ఒక్కనొక్కడిని గుడ్డలూడదీసి కొడతానని అనుచిత వ్యాఖ్యలు చేయడం జిల్లా పోలీసులను అవమాన పరచడమే అవుతుందన్నారు. పోలీసులు ప్రజారక్షణకై అహర్నిశలు పగలనక రేయనక కష్టపడుతుంటే ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై జిల్లా పోలీస్ అధికారులు అసోసియేషన్ తరపున ఖండిస్తున్నామని తెలిపారు. వ్యాఖ్యలు రాష్ట్రంలోని, దేశవ్యాప్తంగా పనిచేస్తున్న లక్షలాది పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విందంగా , పోలీస్ కుటుంబాల మనోభావాలను కించపరిచే విధంగా ఉన్నాయని తెలిపారు.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మేము చట్టానికి, న్యాయ స్థానాలకు లోబడి పనిచేస్తాం తప్పా ఏవరి బెదిరింపులకు బయపడేది లేదని, భవిష్యత్ లోనైన పోలీస్ వ్యవస్థను విమర్శించే ప్రక్రియను మానుకోవాలన్నారు.

ప్రపంచం డిజిటలైనా పుస్తక ప్రాధాన్యం తగ్గదు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- వనపర్తిలో నవతెలంగాణ పబ్లిసింగ్ హౌస్ ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి

నేటి ఆధునిక యుగంలో ప్రపంచం మొత్తం డిజిటలైనా పుస్తకానికి ప్రాధాన్యం తగ్గదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నవ తెలంగాణ పబ్లిషంగ్ హౌస్ ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాహితీ ప్రియులు తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి ఉద్యమాన్ని నడిపించారన్నారు. పుస్తక పఠనం ద్వారానే రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రత్యేకతపై అవగాహన కలిగిందని మంత్రి చెప్పారు. ఏ దేశమైనా పురోగతి సాధించాలంటే గత చరిత్రను నేటి ఆధునికతను ప్రజల అర్థం చేసుకోవాలంటే ఎలాంటి పుస్తక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని మంత్రి చెప్పారు. నేటి ఆధునిక సమాజంలో ఎంతోమంది యువతీ యువకులు విద్యావంతులు, శాస్త్రవేత్తలు, సాహితీ ప్రియుల్లోనూ పుస్తక పఠనం తగ్గిందని, దాని పెంచుకోవడం ద్వారానే నేటి సమాజ స్థితిగతులను, చరిత్రను అర్థం చేసుకోగలమని మంత్రి చెప్పారు. పరిశోధన ఫలాలు, శాస్త్ర సాంకేతిక రంగాలు, సమస్త విజ్ఞాన్ అన్న అంతటిని మరొకరికి చేర్చే సాధనమే పుస్తకమని చెప్పారు. పుస్తకాలు ఏవైనా సమాజానికి చాలా ఉపయుక్తమైనవని గుర్తించాలన్నారు. చదువు అంటే కేవలం మార్కులు పట్టాలు గుర్తింపు కోసమే అని చాలామంది భావిస్తున్నారన్నారు. కానీ పుస్తకాల ద్వారా నేటి సమాజాన్ని చదివేవారు, అందులోనూ పుస్తక పఠనం చేసేవారు చాలా తక్కువయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ నవ తెలంగాణ పబ్లిక్ సింగ్ హౌస్ శ్రమ కోర్చి సమాజాన్ని ఎంతో కొంత మేల్కొల్పాలన్న లక్ష్యంతో ఈ పుస్తకాల ప్రదర్శన ద్వారా ముందుకెళ్తుందని అర్థమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు ఏవైనా చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాల పఠనం చేయాలని నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ కు మంచి ఆదరణ లభించాలన్నారు. ఎన్నికల తరువాత విద్యావంతులు, మేధావులు, కౌలు కళాకారులు అందర్నీ ఒక చోటికి చేర్చి పుస్తక పఠనంపై అవగాహన కల్పించడంతోపాటు పుస్తకాల కొనుగోలుకు కూడా ప్రయత్నం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా అంజనేయులు,యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి కృష్ణయ్య, కవి రచయిత జనజ్వాల, నవ తెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, మహబూబ్‌నగర్ రీజియన్ మేనేజర్ కార్తీక్, స్టాపర్ పరిపూర్ణం, బాబు, రాము, మన్మోహన్, జితేందర్ గౌడ్ రాధాకృష్ణ ,మన్మోహన్, మద్దిలేటి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



- తెలంగాణ ఆచరిస్తుంది... దేశం అనుసరిస్తుంది
- ప్రజల భాగస్వామ్యంతో వేగంగా జిల్లా అభివృద్ధి
- ప్రగతి నివేదికపై 50 నిమిషాలు మంత్రి ప్రసంగం
- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతి ఆచరిస్తున్న విధానాన్ని నేడు దేశం అనుసరిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. వేదికపై జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, ఎస్పి కే నరసింహ , జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉండగా జిల్లా ప్రగతి నివేదికపై సుదీర్ఘంగా 50 నిమిషాలు ప్రసంగించారు. జిల్లాలో 2,19,844 మంది రైతులకు ఏడాదికి రెండుసార్లు ఎకరాకు రూ. 5000 చొప్పున నేరుగా వారి ఖాతాలో వేసి రైతులకు అండగా నిలబడుతున్నామని తెలిపారు. రైతు బీమా పథకం ద్వారా ఇప్పటివరకు చనిపోయిన 3971 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా అందించి వారి కుటుంబాలకు భరోసా కల్పించామన్నారు. భవిష్యత్తులో జరిగే అభివృద్ధిలో మాతోపాటు ప్రజలందరూ కలసి రావాలని వారు కోరారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులకు శాలువలతో సత్కరించారు. విద్యార్థుల వివిధ కళా రూప దృశ్యాలు అందర్నీ అలరించాయి. 250 ఉత్తమ ప్రభుత్వ అధికారులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మంగళవారం లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయులు స్వేచ్ఛా వాయువులు పీల్చే క్షణాలు మొదలై నేటికి సరిగ్గా 77 సంవత్సరాలు. దేశ స్వాతంత్రం సిద్ధించి నేటికి ఏడున్నర దశాబ్దాలు అయిందన్నారు.ఎందరో మహనీయులు తమప్రాణాలను తృణ ప్రాయంగా భావించి స్వాతంత్రోద్యమంలో పాల్గొని ప్రాణాలు విడిచి పెట్టారు. వారందరి త్యాగాల ఫలితమే మన స్వేచ్ఛా, జీవిస్తున్నామన్నారు. మహాత్మా గాంధీ, పండిత్ జవహర్ లాల్ నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీ భాయ్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, బాల గంగాధర్ తిలక్, గోపాల కృష్ణ గోఖలే, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, అబుల్ కలామ్ ఆజాద్, బాబా సాహెబ్ అంబేద్కర్, సరోజినీ నాయుడు, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి ఎందరో మహనీయులు త్యాగాల వల్ల దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు.కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్ , సంజీవ్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముత్యాల ప్రకాష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. వసంత రాఘవేంద్ర రాజు, మాజీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి. అనిత మధుసూదన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి బాబా, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కె. బాలచందర్ గౌడ్, అధ్యక్షులు అవేజ్, టౌన్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పల్లెల్లో పట్టణాలలో ప్రభుత్వ కార్యాలయాల పైన మంగళవారం వాడవాడల్లో ప్రైవేట్ ప్రభుత్వ





కార్యాలయాలపై ఆయా శాఖలకు చెందిన అధికారులు మేనేజర్లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.బాలానగర్ ముందుగా పోలీస్ స్టేషన్ పై ఎస్సై శ్రీనివాస్ ఆవిష్కరించారు ప్రభుత్వ వైద్యశాలపై డాక్టర్ రఘురాం, గ్రామపంచాయతీ కార్యాలయం పై సర్పంచ్ విజయలక్ష్మి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పైన చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం పై ప్రశాంత్ రెడ్డి. గ్రంథాలయం పై శాఖ నిర్వాహకులు లలిత, ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీపీ కమల, ఈజీఎస్ కార్యాలయంపై ఎంపీడీవో కృష్ణారావు, వెలుగు కార్యాలయం పై అధ్యక్షురాలు చివరగా మండల తహల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు . కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి యాదగిరి గౌడ్ రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు లక్ష్మణ్ నాయక్ జీసీసీ చైర్మన్ వాళ్యనాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని, డైరెక్టర్ గుడిసెల యాదయ్య ,ఉప తహసీల్దార్ కాశిరెడ్డి దేవేందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలపై పాఠశాలలో గ్రామపంచాయతీలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలో జాతీయ నాయకుల వేషదారులతో విద్యార్థులు నృత్యాలు, డ్యాన్సులు చేశారు. ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీపీ సుదర్శన్, తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ రాజు నాయక్, మహిళ సమైక్య భవనంపై అధ్యక్షురాలు సుగుణ, వ్యవసాయ పోలీస్ స్టేషన్ కార్యాలయం పై ఎస్సై రామ్ ల్ నాయక్, విద్యుత్ కార్యాలయం పై జ్ఞాన సుందర్, పిఎసిఎస్ కార్యాలయంపై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , అంబేద్కర్ భవనంపై సంఘం అధ్యక్షులు బుచ్చయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ మనీ ప్రియా,



కళాశాలపై ప్రిన్సిపల్ వెంకటయ్య బీజేపీ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షులు లాలు, జాతీయ జెండాలను ఎగరవేశారు. ఆయా గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట అధికారులు ప్రజా ప్రతినిధులతో ఎంపీపీ సుదర్శన్ మట్టిని పట్టుకొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపతమ్మ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బాలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీలు మహమ్మద్ గౌస్, ఎంపీ ఓ అనురాధ, వ్యవసాయ అధికారి సిద్ధార్థ ఏపీఓ రాజేష్ , ఏపీఎం రాందాస్ నాయక్ , వివిధ గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలం వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. . తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ పై ఎస్ఐ సురేష్, వ్యవసాయ కార్యాలయంపై ఏవో కృపాకర్ రెడ్డి, ఉన్నత పాఠశాలపై వెంకట్ రెడ్డి ఆయా శాఖల కార్యాలయలపై అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాలను అలపించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ యాదయ్య, సర్వేర్ వేణుగోపాల్ ,సీనియర్ అసిస్టెంట్ శివ శంకర్, సిబ్బంది విజయలక్ష్మి , అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఆటో ఫైనాన్స్ మేనేజ్మెంట్ మంగళవారం విద్యార్థులకు ఖోకో కబ్బాడ్డి, గర్ల్స్, బాయ్స్ విద్యార్థులకు బహుమతులుయ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, పాల్, సర్పంచ్ మహేశ్వరి మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రామకృష్ణ గౌడ్, కె బుచ్చయ్యయూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, శ్రీ వెంకటేశ్వర ఆటో ఫైనాన్సు డైరెక్టర్ నరసింహ, మేనేజ్ మెంట్ డైరెక్టర్ యాదగిరి, చంద్రయ్య, సత్యం,జి యాదగిరి,జి గోపాల్ నర్సింగరావు,రామచందర్,నర్సిములు,వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర ఉద్యమంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ పాత్ర లేదు : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్వాతంత్ర ఉద్యమంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ పాత్ర లేదని వారు నేడు దేశభక్తులమని చెప్పుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు, సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం వద్ద 77వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో స్వాతంత్రకపూర్వం ఏ ఒక్కరోజు కూడా స్వాతంత్రం కోసం పోరాటం చేయని బీజేపీ,ఆర్ఎస్ఎస్ వారు భారతదేశ స్వాతంత్ర వారసులమంటూ సంకలు ఎగరేస్తున్నటువంటి పరిస్థితి మన దేశంలో ఏర్పడిందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మన దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఆనాడు మహనీయులు బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో ప్రాణాలకు ఎదురొడ్డి దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటాలు చేయడం ద్వారా స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వాళ్లకు భయపడి ఉద్యమం నుండి వెనక్కి తగిన సవర్కర్ వారసులు నేడు దేశభక్తులమని చెప్పుకుంటున్నారు. దేశంలో ఉన్నటువంటి వాళ్లకు ఉండడానికి ఇల్లు చేసుకోవడానికి పని ఉండాలని ఆనాడు నాయకులు స్వాతంత్రం కోసం



పోరాటం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దేశ సంపద తాకట్టుపెట్టి పేదలకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. పేదలకు దక్కాల్సినటువంటి ఏ ఒక్క పథకం, రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను పూర్తిగా అందడం లేదన్నారు. రాజ్యాంగాన్ని ఎత్తివేసి వేయాలని కుట్ర పన్నుతుందన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ ముందుకు తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి రాజ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న వర్ధ గాలెన్నరాష్ట్రనాయకులు గోనెల రాములు, కేవీపీఎస్ పట్టణ అధ్యక్షులు ఆదివిష్ణు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్, నాయకులు సురేష్, శ్రీను కేశవులు, మహేశ్వరి, వెంకటేష్ ,నందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనపర్తి జిల్లా క్లాస్మెంట్ క్లబ్ అధ్యక్షుడు బురోజు గిరిరాజయ్యచారి తెలుగు పండిత్ ఆధ్వర్యంలో మంగళవారం 77 స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన పెద్దమందడి మండల విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయులు ఉమాదేవి చేతుల మీదుగా ఘనంగా శాలువలతో సన్మానం నిర్వహించి నగదు వెయ్యి రూపాయలు అందజేసినట్లు జిల్లా క్లాస్మెంట్ క్లబ్ అధ్యక్షుడు బూరోజు గిరిరాజాచారి తెలిపారు. మద్దిగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భానుశ్రీ 9.8 మార్కులు సాధించి మండల మొదటి, రిషిత, ముజామిల్ 9.5 గ్రేడింగ్ పాయింట్లు సాధించి మండల ద్వితీయ మార్కులు సంపాదించినందుకు విద్యార్థులకు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ఉపాధ్యాయులు, గోపీనాథ్, శ్రీకాంత్, శివయ్య, ఖాదర్ బాషా, కురుమూర్తి, నాగరాజ్, జగదీష్, సుదర్శన్ గౌడ్, గోవింద్, సాయి చందర్, నాగలక్ష్మి, పర్వీన్ బేగం, సునీత, రఫీ, చిన్నారెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
బుధవారం 16 ఆగస్టు 2023



ఉత్తమ సేవలకు పురస్కారం

నవతెలంగాణ -పెద్దమందడి



పెద్దమందడి మండలంలో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి అత్యుత్తమ సేవలు అందించిన బాలరాజు సాగర్, హెడ్ కానిస్టేబుల్ దామోదర్ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర వేడుకల్లో పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పెద్దమందడి కానిస్టేబుల్ బాలరాజు, హెడ్ కానిస్టేబుల్ దామోదర్ లకు ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తిస్తూ పెద్దమందడి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మిస్సింగ్ ఫోన్ అందజేత

నవ తెలంగాణ-రేవల్లి

గోపాల్ పేట్ మండలంలానికి చెందిన వల్లపు గణేష్ అనే వ్యక్తి యొక్క మొబైల్ 15 రోజుల క్రితం పోయింది. కాగా గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు సిఐఆర్ టెక్నాలజీ ఆధారంగా ట్రేస్ చేసి బాధితునికి సోమవారం అందజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వీపనగండ్ల : మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన నల్లఓతుల,నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు సురగొని శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య కార్వా వెంకటయ్య, స్వామి, అప్రూ జూ తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీ పాఠశాల పరిశీలన..

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి గ్రామంలో గల కస్తూరిబా బాలికల విద్యాలయం నందు మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది .అదేవిధంగా విద్యాలయంలోని వంటగది, బియ్యం, కూరగాయలు, తదితర వంట సామాగ్రిని పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జడ్పిటిసి మార్క్ సరోజ వెంకటయ్య ,ఎంపీడీవో జ్యోతి పరోసియా, ఎంపీపీ చుక్కా మాలతి, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,గ్రామ సర్పంచ్ పావని వెంకటరెడ్డి, కేజీబీవీ ఇన్చార్జి అధికారి షబానా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మా సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- వీపనగండ్ల.

ఆగస్టులో నిర్వహించే మాదిగల విశ్వరూప మా సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మీసాల నాగరాజు అన్నారు మండల పరిధిలోని సంగి నేనిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి గడ్డమీది, కురుమయ్య, కన్వీనర్ బండారి విష్ణు సమక్షంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు గ్రామ అధ్యక్షులుగా మీసాల విశాల్, ఉపాధ్యక్షులుగా అరుణ్ కుమార్, అధికార ప్రతినిధిగా వడ్డేమాన్ రాము ప్రధాన కార్యదర్శిగా జయరాములు కార్యదర్శిగా శివశంకర్ కోశాధికారిగా రాము, ప్రచార కార్యదర్శిగా లోకేష్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, రాము, గౌరవ సలహాదారుగా మీసాల, రమేష్, మీసాల రాము తదితరులు ఉన్నారు

కాల్వ పూడిక తీత పనులు ప్రారంభం

నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోని పుల్గర్ చర్ల, శ్రీరంగాపూర్ గ్రామ రైతులకు సాగునీరు అందించేందుకు బుసిరెడ్డిపల్లి నుంచి వచ్చే బీమా కాలువలో జమ్ము గడ్డి , మట్టి నిండిపోవడంతో రైతులకు సాగునీరు సరిగా అందడం లేదని గ్రామ సర్పంచ్ ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి, గ్రామ రైతులు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందిస్తూ హిటాచిని పంపించి పూడికతీత పనులు చేపట్టారు. రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే సర్పంచ్ కు సూచించారు. హిటాచితో కాలువ జమ్మూ గడ్డి మట్టి పనులు తీయడంతో రైతులకు సాఫీగా సాగునీరు రావడం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, కోటిరెడ్డి గ్రామ రైతు బంధు అధ్యక్షులు కోదండరాం, గ్రామస్తులు వడ్డే తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

కేఎల్ఐ, భీమా కాలువల్లో పూడిక తొలగించాలి: సిపిఐ

నవ తెలంగాణ వనపర్తి : జిల్లాలో కేఎల్ఐ, భీమా కాలువల్లో ప్రవాహానికి ఆటంకంగా ఉన్న జమ్ము, పూడిక తొలగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీరామ్, పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ వనపర్తి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీమా కాలువకు నీరు వదిలారన్నారు. పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామరైతులు నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న జమ్మును కొంతమేరకు తొలగించారని తెలిపారు. జమ్ము పూడికతో నీరు రావటం లేదని కేతేపల్లి రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాలువల పరిస్థితి అంతట ఇదే విధంగా ఉందన్నారు. వేసవిలో కాలువల్లో పూడిక, జమ్ము తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. కాలువ నీరు వస్తుందని ఆశతో ఇప్పటికే బోర్లు, బావుల కింద వరి నాట్లు వేశారని నీరు సక్రమంగా రాకపోతే ఎండిపోతాయన్నారు. వర్షాలు కూడా మొఖం చాటేశాయని, బోర్ల నీరు సరిపోదని, కాలువల నీరే ఇక ఆధారమన్నారు. పానగల్ తో పాటు పలు మండలాల పలు గ్రామాలకు బీమా, కే ఎల్ ఐ రెండు ప్రాజెక్టుల కాలువల ద్వారా సాగునీరు రావాల్సి ఉండగా భీమా కాల్వకు మాత్రమే నీరు వస్తోందని, వెంటనే కేఎల్ఐ కాల్వకు నీరు వదలాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, జెసిబి హిటాచ్ ల ద్వారా జమ్మూ పూడిక తొలగించాలన్నారు. లేదంటే రైతులను కూడా గట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, తెల్లరాళ్లపల్లి ఉపసర్పంచ్ కాకం బాలస్వామి, నరసింహ, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సన్నద్ధం కావాలి

నవ తెలంగాణ- కొత్తకోట

బిఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్యనాయకులు, బూత్ ఇంచార్జీలు ఎన్నికలకు సన్నద్ధం అవుతూ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని అడ్డకల్ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తకోట టీపీఆర్ గార్డెన్స్ లో కొత్తకోట, మదనాపురం మండలంలోని అన్ని గ్రామాల బూత్ కమిటీల ఇంఛార్జీలు, గ్రామాలు, మండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరేవిదంగా అలాగే దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఎంత వరకు చేరుతున్నాయని అనే విషయాలపై చర్చించారు. అలాగే ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సంక్షేమం, అభివృద్ధి పొందుకున్న వారి వివరాలు నమోదు చేసి విదంగా అడ్డకల్ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి ఇంటింటి సర్వే నిర్వహించాలని బూత్ కమిటీ సభ్యులకు, ఇంఛార్జీలకు, ముఖ్యనాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, పద్మావతమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, నాయకులు శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి, బాలనారాయణ, కొండారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగన్న యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జన జాగరణ కార్యక్రమం

నవ తెలంగాణ- ఆత్మకూర్



అమరచింత మండల పరిధి లోని పామ్ రెడ్డి పల్లె గ్రామంలో తెలం గాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జన జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు పి వెంకటేష్, ఆర్ఎస్ రమేష్ మాట్లాడుతూ.. మనదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం ఆనాడు మహనీయులు బ్రిటి సామ్రాజవాదాన్ని నుంచి రక్షణ కోసం ప్రాణాలు ఎదురీడి దేశానికి పోరాటం కోసం ప్రాణాలు ఇవ్వడం జరిగిందని, కానీఇపుడు ఉన్నటువంటి వాళ్ళు ఈ ప్రస్తుతం ఈ ప్రభుత్వాలు కార్పొరేట్ దేశ సంపాదన, తాకట్టుపెట్టి పేదలకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణ స్వాతంత్ర ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి కళాకారులు ,నరసింహ ,అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

- భావి భారత నిర్మాణానికి పునరంకితమవుదాం
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి
- కన్నుల పండువగా 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు











వనపర్తి : ఎందరో మహానుభావుల త్యాగనిరతి స్మరించుకుంటు వారు కలలు కన్న భారతావనిని నిర్మించటానికి అందరము పునరంకితం అవుదామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లాలో గృహావసరాలతో పాటు వ్యవసాయ, పరిశ్రమ, వ్యాపార రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఇవ్వడంతో పాటు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం, సొంత స్థలం ఉన్న వాళ్లకు గృహలక్ష్మి పథకం ద్వారా విడతల వారీగా ఒక్కో ఇంటికి 3 లక్షల రూపాయలు ఉచితంగా ఇచ్చామన్నారు.ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తు జిల్లాలో వైద్య కళాశాల, సకల సౌకర్యాలతో ప్రభుత్వ ఆసుపత్రి, 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 104 ఆరోగ్య ఉప కేంద్రాలు, 4 సామాజిక ఆరోగ్య కేంద్రాలు , 2 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. గర్భిణీలు ప్రసవానంతరం పుట్టిన పిల్లల సంరక్షణకు 180 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, జడ్పి చైర్మన్ అర్. లోక్ నాథ్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర రెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నందు ఎస్సై జగదీశ్ రెడ్డి, పురపాలక కార్యాలయం నందు చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, ప్రెస్ క్లబ్ నందు అధ్యక్షులు ఎన్ నాగిరెడ్డి, గ్రంధాలయం నందు జ్యోతి, సింగిల్ విండో కార్యాలయంలో గౌని కోదండరామిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆవుల శైలజా కురుమూర్తి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మి, జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ విజయసింహ, జడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రి స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, సుమతి ఎల్లయ్య, పార్వతీ మహేందర్, పద్మా వేణు తోపాటు కో ఆప్షన్ సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల :పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై రవి ప్రకాష్,, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ కమలేశ్వరరావు, మండల మహిళా సమైక్య కార్యాలయం దగ్గర అధ్యక్షురాలు శాంతమ్మ, తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ వరలక్ష్మి మండల వ్యవసాయ కార్యాలయం దగ్గర ఏవో డాకేశ్వర్ గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర డాక్టర్, వంశీకృష్ణ, ఆయా గ్రామ పంచాయతీల దగ్గర సర్పంచులు నరసింహారెడ్డి, మౌలాలి, విజయ్ కుమార్, రఘునాథ్ రెడ్డి, ఎద్దుల అరుణా సురేందర్ రెడ్డి, మానస మౌలాలి, ఆయా కార్యాలయంలో పాఠశాలలో అధికారులు హెచ్ఎంలు జాతీయ జెండా నెగరవేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

వనపర్తి : వనపర్తి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి 77వ స్వాతంత్ర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వనపర్తి టౌన్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పూడూరు మోహన్, టౌన్ గౌర వ అధ్యక్షులు సదుర్ల రామస్వామి, కోశాధికారిగా నారాయణదాసు రఘు, జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మాదాపురం కృష్ణయ్య, జిల్లా సెక్రెటరీ సదుర్ల నాగరాజు, జిల్లా మాజీ అధ్యక్షులు మనీగిళ్ల సత్యం, జిల్లా గౌరవ కలవరాలు శ్రీనివాసులు, సలహాదారుడు మనీగిళ్ల వెంకట రాములు, జిల్లా సలహాదారుడు చింతకుంట ఆంజ నేయులు, ప్రచార కార్యదర్శి అశ్విని గోవిందు, చందాపురం పాండు, తక్కశిల నాగేంద్రం, టౌన్ ఉపాధ్యక్షులు పెద్దగూడెం, చిన్న టౌన్ మాజీ అధ్యక్షులు మాలంక బాలస్వామి తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మదనాపురం : మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి,అజ్జకోలు,నర్సింగపురం,దంతనూర్, శంకరమ్మ పేట,కర్వేన తదితర గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ నరేందర్,ఎంపీపీ జన్ను పద్మావతమ్మ,మార్కెట్ చైర్మన్ శ్రావణ్ రెడ్డి, డాక్టర్ భవాని రెడ్డి,ఏఈఓ స్వాతి తమ కార్యాలయాల్లో, సర్పంచులు గ్రామ పంచాయతి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పలు పాఠశాలల్లో బాలబాలికలు వివిధ వేషధారణలలో,నృత్యాలతో అలరించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదమ్మ,ఎంపిడిఓ నాగేందర్, సర్పంచులు వాకిట బ్రహమ్మ సత్యం, కురుమూర్తి,రామ్ నారాయణ, శివశంకర్,పద్మమ్మఅంజన్న,నాయకులు,పార్టీలు,అధికారులు, పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ, అలాగే మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా సంఘాలు, సీఐటీయూ, అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశిధర్ రెడ్డి, తహశీల్దార్ బాల్ రెడ్డి, ఎంపీడీఓ కృష్ణయ్య, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కౌన్సిలర్లు సంధ్య రవీందర్ రెడ్డి, ఖజమైనోద్దీన్, పండ్ల రాములు, తిరుపతి, అయ్యన్న, రామ్మోహన్ రెడ్డి, మిషేక్, సుభాష్, శ్రీనుజి, బాలకృష్ణ, తాహెర్, బాబా, సాజిద్ , వహీద్, వసీం, షకీల్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ : మండల కార్యాలయంలో తహసీల్దారు రాజు, ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు రత్నం, పోలీస్ స్టేషన్ నందు నరేందర్ ,మరియు ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ పాఠశాలలు జాతీయ జెండాను ఆవిష్క రించారు. మార్కెట్ యార్డులో హమాలీలకు యూనిఫారాల బట్టలను పంపిణీ చేశారు.

రేవల్లి : రేవల్లి మండల కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏ ఎస్సై మల్లయ్య, గోపాల్ పేట్, రేవల్లి మండలం " ఏఈ " శ్రీశైలం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, జడ్పీటీసీ భీమయ్య, ఎంపీడీఓ సుజాత, ఎంపీ ఓ భవాని, డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ, గోపాల్ పేట్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీశైలం, ఆర్ అండ ఆర్ సభ్యులు శ్రీరాములు, రాజా వర్ధన్ రెడ్డి, నాగపూర్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, రేవల్లి సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి, గౌరీదేవి పల్లి సర్పంచ్ పార్వతమ్మ తిరుపతయ్య, బండరాయి పాకల సర్పంచ్ పార్వతమ్మ ,నారాయణ, ఉప సర్పంచ్ పూర్ణ కంటి రేణుక కిరణ్, గోపాల్ పేట్ ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దమందడి :మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి జాతీయ పతకాన్ని ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయం పై తహసీల్దార్ కిషన్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ హరిప్రసాద్ ఎగరవేశారు.కార్యక్రమంలో ఎంపీపీ మెగా రెడ్డి, వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, సింగల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సత్యరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, సింగల్ విండో ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, ఎంపీడీవో అఫ్జల్,తహసీల్దార్ కిషన్, ఎంపీటీసీలు ,సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ గా విధులు నిర్వహిస్తున్న ఎం, బద్రీనాథ్ స్వాతంత్ర దినోత్స వేడుకల సందర్భంగా సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ జిల్లా ఉత్తమ అధికారిగా పురస్కారా పురస్కార అవార్డును అందుకున్నారు.

పెబ్బేరు : విధి నిర్వహణలో తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించినందుకు గాను ఉత్తమ పురస్కారం ప్రశంస పత్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతులమీదుగా పంచాయతీరాజ్ ఏఈ రమేష్ నాయుడు అందుకున్నారు. పెబ్బేరు అంబేద్కర్ నగర్ కు చెందిన ఎక్సైజ్ సీఐ కళ్యాణ్‌కు పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న వెంకటేష్ గౌడ్ కు పెబ్బేరు పురపాలక కేంద్రంలో బిల్ కలెక్టర్గా పనిచేస్తున్న శంకర్ కు ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలు పొందారు. మంత్రి నిరంజన్ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పరివార్, ఎస్పీ రక్షిత కే మూర్తి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. వీరందరిని మండల, పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు అభినందించారు.

మంత్రిని సన్మానించిన మున్సిపల్ కౌన్సిల్

వనపర్తి : వనపర్తి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన రాజావారి ప్యాలెస్ పునర్నిర్మాణానికి 22 కోట్లు, వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కి 12 కోట్లు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయింపులు చేయించినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ తరపున ఘనంగా సన్మానం చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ తరపున మంత్రి నిరంజన్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానం చేశారు. రాజా రామేశ్వర్ రావు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలో అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా 1959లో పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభోత్సవం చేశారు. బాలికల వసతి గృహ నిర్మాణం, ఇతర నిర్మాణ పనులు చేపట్టి కళాశాల పునర్నిర్మాణం దిశగా అడుగులు పడడం అందులో మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు కావడం పై మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి 12 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయం అని కౌన్సిల్ సభ్యులు తెలిపారు. వేదిక పై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ అర్. లోక్ నాథ్ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు ఆల వేంకటేశ్వర్ రెడ్డి ఉండగా వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్లు కలిసి మంత్రిని సన్మానం చేశారు.

సమరభేరి జీపు యాత్రను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ



వనపర్తి : సంక్షేమ హాస్టళ్ళ సంరక్షణ-ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఆగస్టు 17 నుండి 21 వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా చేపట్టబోయే సమరభేరి జీపు యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపర్తి జిల్లాలో సంక్షేమ హాస్టళ్ళ సంరక్షణ-ప్రభుత్వ విద్య పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి జీపు యాత్రను చేపట్టిందని ఈ యాత్ర 17న అమరచింత మండల కేంద్రంలో ప్రారంభం అయ్యి 21న వనపర్తి జిల్లా కేద్రంలో ముగుస్తుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 14 మండలాల్లో అన్ని గురుకులాల్లో,హాస్టల్లో,కస్తూర్బా గాంధీ పాఠశాలలు, కళాశాలలో నిర్విరామంగా సాగనుందని ఈ యాత్రకు మేధా వులు, విద్యావంతులు,ప్రజాతంత్ర వాదులు, విద్యాశయోభిలాషులు అందరూ మద్దతు ఇవ్వాలన్నారు.ప్రభుత్వం ప్రచార ఆర్భాటంగా అద్దె భవనాలలో ప్రారంబించిన గురుకులాల్లో సమస్యలతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారు.ప్రజా ప్రతినిధులు నెలకు లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న భావితరాలకు ఉపయోగపడే హాస్టల్ విద్యార్థులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నూతనంగా ఏర్పడ్డ చిన్నంబావి, అమరచింత, మధనాపూర్,రేవల్లి మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ యాత్రను జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రామకృష్ణ,మల్లేష్,ప్రసాద్,శివ, భరత్ తదితరులు ఉన్నారు.

రెండో ఏఎన్ఎంల, సమ్మెకు అనుమతి ఇవ్వాలి

వీపనగండ్ల : రెండో ఏఎన్ఎంల అసలు పరిష్కరించాలని అసలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 16వ తేదీ నుంచి చేపట్టే సమ్మెకు సమ్మెకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మండల తహసీల్దార్ వరలక్ష్మికి ఏఎన్ఎం లు వినతి అందజేశారు. గత నెలలో 10, 11 తేదీల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 48 గంటల సమ్మె నిర్వహిస్తే 15 రోజుల్లోగా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు కానీ నేటికీ చర్చలకు కూడా పిలవలేదని అందుకే తిరిగి మళ్లీ 16వ తేదీ నుంచి సమ్మె కొనసాగించడం జరుగుతుందని ఏఎన్ఎంలు పేర్కొన్నారు. ఎలాంటి పరీక్షలు లేకుండా రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు జులై 26 వ తేదీన విడుదల చేసిన మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రెండవ ఏఎన్ఎంలు, సుజాత, జయమ్మ, సువర్ణ, రాజేశ్వరి, మహేశ్వరి. రాధిక పాల్గొన్నారు



'కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రతికటిద్దాం'

నవతెలంగాణ -వనపర్తి



కార్మిక వ్యతిరేక ప్రజా విధానాలని ప్రతిఘటిద్దామని సీఐటీయూ , వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు నైట్ విజిల్ జన జాగరణ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు." క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో దేశాన్ని కాపాడుకుందామని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవులను అమలు చేయాలని కోరారు. మిగిలిన షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతన జీవోలు వెంటనే ప్రకటించి అమలు చేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ 2019, ఎలక్ట్రిసిటీ బిల్లు 2022 రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని, నేషనల్ మానిటైజేషన్ పైపులైను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యూటి సహా యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీములు ప్రవేశపెట్టాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పరిధిలో లేని అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 7500 రూపాయలు చెల్లించాలన్నారు. అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లాంటి స్కీం వర్కర్లను చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలన్నారు. వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు ప్రసంగించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు గోపాలకృష్ణ, గంధం మదన్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు డి. కురుమయ్య, నందిమల్ల రాములు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు గద్దం కుర్మయ్య, జిల్లా నాయకులు యాదగిరి, ఎస్కుమార్, లాల్, రాజు, శంతయ్య , అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జి.జ్యోతి , డి. లక్ష్మీ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు హన్మంతు నాయక్ , స్వామి, సతీష్, తిరుపతయ్య , కొమ్ము లక్ష్మి , వెంకటమ్మ , రాణి , తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి సూపర్వైజర్‌కు ఉత్తమ అవార్డు




కందనూలు : కందనూలు క్షయ వ్యాధి సూపర్వైజర్ సుంకోజు శ్రీనివాసులు ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. క్షయవ్యాధి నిర్మూలనలో ఉత్తమ ప్రతిభకు 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌కు అవార్డు అందజేసిన కలెక్టర్, ఎస్పీ నాగర్‌కర్నూల్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరుశురాములకు జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఏఆర్‌హెడ్ కానిస్టేబుల్‌గా ఆయుధాల విభాగంలో పకడ్బందీగా బాధ్యతలు నిర్వహించినం దుకు స్వతంత్ర వేడుకలు సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ప్రశం స పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ మనోహర్, జడ్పీ చైర్ పర్సన్ ఉన్నారు.

ఆకలి తీర్చడానికే మర్రన్న క్యాంటీన్



కందనూలు : జిల్లా కేంద్రంలో జిల్లా నలుమూలల నుండి వివిధ పనుల కోసం జిల్లా కేంద్రానికి వస్తున్న పేదలు, వృద్ధులకు తినడానికి డబ్బులు లేక అర్ధకాలితో ఉన్న వారి ఆకలి తీర్చడానికి తన ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో మర్రన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని ట్రస్ట్ అధినేత ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పూర్తి కావచ్చిన క్యాంటీన్ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.5 మధ్యాహ్నం భోజనం అందించనున్నట్టు తెలిపారు. పనులు అన్నీ పూర్తి అయినవన్నారు. ఈనెల 23న మర్రన్న క్యాంటీన్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రోజుకు 500 నుండి 1000మంది ఆకలి తిర్చేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. కేవలం 20-30 నిమిషాల్లో వంట అయ్యే విధంగా అత్యాధునిక కిచెన్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం



పదర : ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఆర్థిక సహాయం రూ.9వేలు పదర సర్పంచ్ నల్ల పోతుల ప్రవీణ్ కుమార్ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది కోరిక మేరకు సర్పంచ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మన దేవాలయంలో సమానం కాబట్టి కాపాడుకునే హక్కు మన అందరికుంది కాబట్టి నా వంతుగా రూ.9వేలు అందజేశానని తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే పాఠశాలకు సహకరిం చాలని కోరారు. ఎప్పుడైనా ఎక్కడైనా ఆపద ఉంటే సహాయం చేయనికే సిద్ధంగా ఉంటానన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ముత్యాలు, నారయ్య, వెంకటయ్య సెకండ్, గోలి శ్రీను, రమేష్ యాదవ్, ఎంఈఓ బాలకిషన్ ఉన్నారు.

ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

తిమ్మాజిపేట : మండల కేంద్రానికి చెందిన బెక్కెరి గాలేయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం పంపించారు. ఈ ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ మంగళవారం మృతుడి కుటుంబాన్ని సందర్శించి ఓదార్చి ఎమ్మెల్యే పంపించిన ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, నాయకులు స్వామి, వహీద్, శేఖర్, సల్లావుద్దీన్ వున్నారు.

ఎస్సీ కాలనీలను అభివృద్ధి చేస్తాం : బీఆర్ఎస్

తాడూర్ : ఎస్సీ కాలనీలను అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదవ రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాలులో అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గడ్డం బంగారయ్య మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్ పలు సమస్యలను ఈ సమావేశం ముందు ఉంచారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యదవ రమేష్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలను అభివృద్ధి చేస్తామన్నారు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా ఎస్సీ కాలనీకి ప్రత్యేకంగా తీసుకువచ్చి ఎస్సీ కాలనీల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ పక్కల ఉన్న ఖాళీ స్థలంలో పార్కును ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మాషన్నా, పర్వతాలు, రాజు, పరశురాములు, కాశీ, విశ్వనాథ్, భీమయ్య, శేఖర్, బాలరాజ్, మల్లేష్, శంకర్, ప్రసాదు, రాంబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఉప్పునుంతల : మండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన సింధు లలితమ్మ(70) కొన్ని రోజుల క్రితం మరణించిన వారి కుటుంబానికి మంగళవారం ఆర్థిక సాయంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు వారికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామములో చనిపోయిన ప్రతి బీద కుటుంబానికి బియ్యం, రూ.5వేలు చాలా రోజుల నుండి సాయం చేస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో పెద్దాపురం గ్రామ వార్డు సభ్యుడు మాడుగుల స్కైలాబ్, నాయకుడు సిలికేశ్వరం శ్రీనయ్య గ్రామ యూత్ ప్రెసిడెంట్ రమేష్, సురేష్, జావిద్, అనిల్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం




వంగూరు : మండల కేంద్రం లో రూ.50లక్షలతో సీసీ రోడ్లు, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధుల నుండి మొత్తం రూ.50లక్షల వ్యయంతో సీసీ రోడ్డు వేస్తున్నామని సర్పంచ్ అక్కి లావణ్య అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీపీ భీమమ్మ పాల్గొని సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్‌గౌడ్, ఉప సర్పంచ్ నర్మదా, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గణేష్‌రావు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, సింగిల్ విండో చైర్మన్ సురేంద ర్‌రెడ్డి, లాలు యాదవ్, ఎల్లా గౌడ్, హరినాథ్, రాజా, రంగారావు, వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు మురళీ, దామోదర్, నిరంజన్, రఫీ, జంగయ్య, ఏఈ మణిపాల్ నాయక్, కార్యదర్శి అజీబాబు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఉన్నారు.

సమ్మెలోకి కాంట్రాక్టు ఏఎన్ఎంలు



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఆఫీస్ ఎదురుగా సమ్మెను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పసియుద్దీన్ మాట్లా డుతూ గత 16ఏండ్ల నుంచి సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మనెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. ఇబ్బందులను ఎదుర్కొని పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సుగుణ, కృష్ణవేణి, సుగుణ, పరిమళ, రాజేశ్వరి, కళావతి, సునీత ,జలజ జ్యోతి అనురాధ కళావతి పాల్గొన్నారు.

స్కాన్ అండ్ లెర్న్‌తో విద్యార్థులకు మెరుగైన విద్య



వెల్దండ : స్కాన్ అండ్ లెర్న్ కార్యక్రమంతో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లభిస్తుందని కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామ యూపీఎస్ పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో స్కాన్ అండ్ లెర్న్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెం బర్ నెలలో స్కాన్ అండ్ లెర్న్ కార్యక్రమంలో భాగంగా మొదటగా 10వ తరగతి విద్యార్థు లకు అవసరమైన గణితశాస్త్రం, సాంఘిక శాస్త్రం, జీవశాస్త్రం, రసాయన శాస్త్రం పాఠ్యాంశాలను సులువుగా నేర్చుకునే విధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెటీరి యల్ తయారుచేసి నియోజకవర్గంలోని ప్రతి 10వ తరగతి విద్యార్థికి అందజే స్తున్నామన్నారు. ఈ మెటీరియల్‌లో పాఠ్యాంశం పేరు పక్కన క్యూఆర్ కోడ్ ముద్రించామని, విద్యార్థులు వారి స్మార్ట్ ఫోన్లలో ఆ పాఠ్యాంశానికి సంబంధిం చిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఫోన్‌లో ఆ పాఠ్యాంశానికి సంబంధించిన ఆడి యో వీడియో ప్లే అవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, హెచ్ఎం, పంచాయతీ సెక్రటరీ, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



నాగర్‌కర్నూల్

3

బుధవారం 16 ఆగస్టు 2023

ఆశా కార్యకర్తలకు వేతనం రూ.18వేలు ఇవ్వాలి



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18ఏళ్ల నుంచి పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళావతి, చెన్నమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ఆశా కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదలకు నిరంతర వైద్య సౌకర్యాలు అందిస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు. కేవలం రూ.9,750 పారితోషకం ఇచ్చి అనేక రకాల పనులు చేయిస్తూ ఆశ కార్యకర్తలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కార్మిక చట్టాల్లో భాగంగా ఏ రంగంలో అయినా 325రోజులు పని చేస్తే పర్మినెంట్ చేయాల్సిన నిబంధనలు ఉన్న వాటిని తుంగలో తొక్కి కనీస వేతనాలు అమలు చేయకుండా అధిక పని భారం మోపి కనీసం టీఏ, డీఏలు కూడా చెల్లించకుండా అనేక రకాల మీటింగ్లో పేరుతో వారిని తీవ్రమైన ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్దన్ పర్వతాలు, పొదిల రామయ్య, ఆశా కార్యకర్తలు చంద్రకళ, లక్ష్మీ, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, అమీనా, జయశ్రీ, యాదమ్మ, వెంకటమ్మ, అనురాధ, భాగ్యమ్మ, హైమావతి, జయమ్మ పాల్గొన్నారు.

వైభవంగా జెండా పండుగ



కందనూలు : 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా మంగళవారం నాగర్‌కర్నూల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అచ్చంపేట శాసనసభ్యులు గువ్వల బాలరాజు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. వారి త్యాగాల ఫలితమే మనమీనాడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామన్నారు. స్వాతంత్ర సమర యోధురాలు అంబటి లీలావతిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి శోభాయమానం వచ్చేలా తన కవిత పదాలతో వ్యాఖ్యాతగా ఉపాధ్యాయుడు కవి గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శాంత కుమారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ జిల్లా ఎస్పీ కే.మనోహర్ నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, అధికారులు, ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ఉద్యోగస్తులు నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించి సమష్టిగా కృషిచేసి జిల్లా అభివృద్ధికి పునరంకితం అవుదామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

భారతదేశ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం రాధా క్రిష్ణ భవన్ వద్ద, జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపోలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా నూతనంగా విచ్చేసిన డిపో మేనేజర్ టి.దేవరాజు పతాకావిష్కరణ చేశారు. జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రచ్చ రఘు జాతీయ జెండా ఆవిష్కరించారు. మదరసాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని మదరసే ఇస్లామీయా ఫజల్ ఉల్ ఉలూమ్ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఎస్పీ జిల్లా పార్టీ కార్యలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు.



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహం, మున్సిపల్ కార్యాలయం, సహకార బ్యాంకు, వ్యవసాయ మార్కెట్, గౌతమి స్కూల్‌లో నిర్వహించిన జాతీయ జెండా విష్కరించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ, ఎంపీపీ శాంతభాయి లోక్యనాయక్, సింగిల్ విండో చైర్మెన్ రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొమ్ము మధు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుమిత్ర, ఎంపీడీవో భాస్కర్, ఉప తహసిల్దార్ లక్ష్మణ్ నాయక్, ఎస్ఐ వి.సతీష్, ఎంఈఓ చంద్రుడు నాయక్, వైస్ ఎంపీపీ విజయ నిర్మల, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.యాదయ్య, ఎంపీటీసీలు ఆర్.రమేష్, లక్ష్మమ్మ విజయలక్ష్మి నారాయణమ్మ రైతుబంధు అధ్యక్షులు మాధవరెడ్డి, తెలకపల్లి సర్పంచ్ సురేఖ బాలగౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బీరం హర్షవర్ధన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. జూపల్లి క్యాంప్ కార్యాలయంలో, కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్ జాతీయ పతాకాన్ని మాజీ మంత్రి జూపల్లి ఎగరవేశారు. పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయంలో, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జెండా వందనం చేశారు. పట్టణంలోని వాణి విద్యా నికేతన్ పాఠశాలలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వరుడు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్‌లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ యువజన మండల, గ్రామ అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అన్ని రకాల అనుబంధ సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంతో పాటు 27 గ్రామపంచాయతీలలో వాడ వాడలో మువ్వన్నెల జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమమ్మ, తహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయ భాస్కర్, ఎస్సై కురుమూర్తి, ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజాసంఘాల నాయకులు, జిల్లాకు ఆప్షన్స్ సభ్యులు హమీద్ లాల్ యాదవ్, డీటీ వెంకటరమణ, ఎంఈఓ శంకర్ నాయక్, ఏపీఎం చంద్రయ్య, ఎమ్మార్వై సుధారాణి, ఆర్ఐ రాజేష్, వార్డు సభ్యులు, పంచాయతీరాజ్ ఏఈ మణిపాల్ నాయక్, భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు

బిజినేపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం, మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ జై శ్రీరాములు, ఏపీఎం రజిత, ఏపీవో మల్లికార్జున్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మంగి విజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పులేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

పదర : మండల కేంద్రంతో పాటు వంకేశ్వరం, చిట్లంకుంట, ఉడిమిళ్ళ, ఇప్పలపల్లి, మద్దిమడుగు గ్రామంలో మంగళవారం 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాంబాబు నాయక్, ఎంపీపీ బీక్య నాయక్, వైస్ ఎంపీపీ వరుణ్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జగపతి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ మల్లేష్, సంఘాల నాయకులు బాలింగయ్య ప్రశాంత్ చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : పట్టణంలో పలుచోట్ల మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంపై స్థానిక ఎంపీపీ మనోహర, క్యాంపు కార్యాలయంపై ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ కార్యాలయంపై చైర్మన్ సత్యం, ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్ కార్యాలయంపై చైర్మన్ విజయ్ గౌడ్ జాతీయ జెండా ఎగరవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జెండా పండుగ ఘనంగా జరుపుకున్నారు.

అచ్చంపేట రూరల్ : పట్టణంలో గల సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతికుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మిర్యాల సుధాకరయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థి కాసోజు నటరాజ్ విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, స్కేలు, వాసవి క్లబ్ వారు నోట్ బుక్స్ అందించారు. కార్యక్రమంలో కోట భాస్కర్, గార్లపాటి పాండురంగం, సిద్దంశెట్టి బాల్‌లింగం, పోల విశ్వనాథం, పోల శ్రీరాములు, నటరాజ్, సాయిరాం, ఇందిరమ్మ ఉదయ కుమారి, స్వప్న, కృష్ణవేణి, మాధవి, గౌసియా పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన ఎంపీపీ ఉమ మహేశ్వరమ్మ, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సువర్ణమ్మ, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ఎక్బల్, స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ బండారి సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య బీఆర్ఎస్ నాయకులు రాజేష్, జిల్లా కో-ఆప్షన్ మతిన్, రామన్ గౌడ్, సురేందర్ గౌడ్, ఏఎస్ఐ చెంద్రయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి గోవిందు, ఏపీఎం గౌస్, ఏపీఓ మెహన్‌కృష్ణ, టెక్నీకల్ ఆస్టేట్ రవికుమార్, సూపరింటెండెంట్ రమణ, పంచాయతీ ఈఓ షాధిక్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వంగ భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : మండలంలోని గ్రామాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పర్షు నాయక్, ఎంపీడీవో, ఎంపీపీ వేనేపల్లి అరుణ, డాక్టర్ ప్రశాంతి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చంద్రమౌళి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి, కేజీబీవీ ఎస్ఓ లలిత, ఏపీఎం చిట్టెమ్మ, గ్రామ సర్పంచ్ శివశంకర్, కొండనాగుల జడ్పీహెచ్ఎస్ హెచ్.విష్ణుమూర్తి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సిహెచ్.రామచంద్రం, పీఏసీఎస్ సింగల్ విండో వద్ద నరసయ్య, యాదవ్, ఎస్టీ బాలుర వసతి గృహం వద్ద నాగరాజు, జయప్రద, శ్రీదేవి, భాగ్యమ్మ, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. రఫీ, యాజమాన్యం నాగరాజు, రామకృష్ణ, ఉపాధ్యాయులు ఆఫ్రిన్, హబీబా, లిఖిత, స్వప్న, భార్గవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో తహసిల్దార్



కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు వేడుకలలో పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, పాఠశాలలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వెల్దండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయ, వెల్దండ సీఐ కార్యాలయంలో సీఐ సోమ నరసయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాస్, వెల్దండ గ్రామపంచాయతీలో సర్పంచ్ భూపతిరెడ్డి, పశు వైద్యశాలలో డాక్టర్ శ్యాంసుందర్, ప్రభుత్వాస్పత్రిలో డాక్టరు స్వరూప, మండల కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు మోతిలాల్, ఆయా గ్రామాలలో సర్పంచులు, యువజన సంఘం అధ్యక్షులు జాతీయ జెండాలను ఎగురవే శారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదతరులు పాల్గొన్నారు.

తాడూరు : మండల పరిధిలోని మండల కార్యాలయం ఎంపీడీవో, గ్రామపంచాయతీలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల, జడ్పీ హైస్కూల్, అంగన్వాడీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోవిందా ప్రాథమికోన్నత పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భాగంగా దాతలు భీమ బాలకృష్ణ రూ.50వేల విలువ చేయు 2 స్మార్ట్



టీవీలను గ్రామ యువకులు గుణశేఖర్ వారి చెల్లెలు జ్ఞాపకార్థం విద్యార్థులకు గ్లాసులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కుమార్ విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ రాఘవేందర్ రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామలక్ష్మమ్మ ఉప సర్పంచ్ వెంకటయ్య చైర్మన్ రామస్వామి, వైస్ చైర్మన్ శిరీష జగన్, హెడ్మాస్టర్ వెంకట్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారిపై దేశభక్తి గీతాలు నినాదాలతో పాఠశాలలకు చెందిన విద్యార్థులు నృత్యాలు, ప్రభాతభేరీ నిర్వహించారు. అనంతరం అధికారులు ప్రజా ప్రతినిధులు పలు పార్టీలకు చెందిన నాయకులు, గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంపై తహసిల్దార్ జెకె.మోహన్, ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సింగిల్ విండో కార్యాలయంపై ఉపాధ్యక్షులు రాందేవ్, పశువైద్య కార్యాలయంపై డాక్టర్ శివరాజ్, మండల రిసోర్స్ కేంద్రంపై ఎంఈఓ శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వప్న, పోలీస్ స్టేషన్‌పై ఎస్సై భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, వ్యవసాయ కార్యాలయంపై ఏవో కమల్‌కుమార్, జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై డీ.లెనిన్, ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీపీ బక్కరాద జంగయ్య, అంగన్ వాడి కేంద్రంపై అరుణమ్మ, నేతాజీ చౌక్ వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ చెన్నకిష్టన్న, శ్రీ వెంకట బాల్ రామయ్య హైస్కూల్ వద్ద కరస్పాండెంట్ సామల బాలరాజు, ఊరుకొండ ప్రభుత్వ పాఠశాల వద్ద హెచ్ఎం బాలయ్య, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వీరారెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో కాయల సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.







టీఎన్జీవోస్ భవనంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ



అచ్చంపేట రూరల్ : 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా మంగళవారం అచ్చం పేట పట్టణంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అచ్చం పేట తాలూకా యూనిట్ భవన సముదాయం ఆవరణలో తాలూకా అధ్యక్షులు నేనావత్ రాములు జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులకు నా యొక్క వందనాలని, వారి స్ఫూర్తి దేశ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. నాటి వారి త్యాగాలను స్మరించుకుంటూ నేడు మనము, మన భావితరాలు నడుచుకుంటూ ఈ దేశ కీర్తి పతాకాన్ని నలుదిశల చాటాలని కోరారు. కార్యక్రమంలో తాలూకా ప్రధాన కార్యదర్శి కే.అశోక్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ ఆరోగ్యశాఖ నాన్ గెజిటెడ్ అధికారులు, సిబ్బంది, అచ్చంపేట నాయ బ్ తహసిల్దార్ జెట్టి అశోక్ కుమార్, గిర్దావర్ కృష్ణాజీ పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇండ్ల స్థలాలను ఇవ్వాలి

వంగూరు : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో రామ్‌నగర్ కాలనీకి చెందిన ఇండ్ల స్థలాలను పారదర్శకంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ఇవ్వాలని వంగూరు మండల తహసిల్దార్ దృష్టికి సీపీఐ(ఎం) కార్యదర్శి బాలస్వామి శివరములు తీసుకువెళ్లారు. 2006 నుండి 2022 వరకు ఇండ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ధర్నాలు చేసి పేదలకు అండగా నిలిచింది సీపీఐ(ఎం) అన్నారు. సీపీ(ఎం) సభ్యులకు పోరాటాల ఫలితంగా జూలై నెలలో అర్హులైన వారు ఇండ్ల స్థలాలకు దరఖాస్తులు పెట్టుకున్నారన్నారు. ఇండ్ల స్థలాలు పంపిణీ చేసేటప్పుడు పద్ధతితో కమిటీ ఎన్నుకొని పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ అందజేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రలు చేసి పేదలైనటువంటి వారి నోట్లో మట్టి కొట్టకూడదన్నారు. అధికారులు చొరవ తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. అవకతవకలు రాజకీయ కుట్రలు జరిగినట్లయితే తహసిల్దార్, కలెక్టరేట్ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.


స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం మన కర్తవ్యం

బిజినేపల్లి : స్వాతంత్ర సమర యోధులను స్మరించుకున్నప్పుడే వారి కి మనం ఇచ్చే గౌరవం అని బిజినే పల్లి మాజీ సర్పంచులు కత్తి నాగయ్య రాజేంద్ర గౌడ్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు సుదర్శన్ మండలంలోని ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వట్టెం గ్రామం సర్పంచిగా, అదేవిధంగా బిజినేపల్లి బ్లాక్ చైర్మన్ విధులు నిర్వహించినట్లు వారు గుర్తు చేశారు. అంతకుముందు స్వతంత్ర సమరంలో సంవత్సరం ఔరంగాబాద్ జైల్లో జీవితం గడపారని గుర్తు చేశారు. అలాంటి గొప్ప నాయకు ని స్మరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు కార్యక్రమంలో స్వతం త్ర సమరయోధుల కుటుంబ సభ్యులు జయప్రకాష్, ప్రేమికళ, శశికళ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

కందనూలు : పట్టణంలోని 2వ వార్డుకు చెందిన తప్పెట రామ స్వామి, ఎల్లమ్మ దంపతుల కుమార్తె శివజ్యోతి హైదరాబాద్‌లోని శ్రీదేవి ఇంజనీరింగు కాలేజీలో సీట్ సాధిం చింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో తల్లిదండ్రులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని కలవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆమెకు మొదటి సంవత్సరం కాలేజ్ ఫీజు కోసం తమ ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా రూ.50వేలు శివజ్యోతికి అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతిని ధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ట్రక్కు ఢీకొని వృద్ధుడు దుర్మరణం




కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో ట్రక్కు ఢీకొని వృద్ధుడు చనిపోయిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. చారకొండ మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన సర్దార్(68) అనే వృద్ధుడు మోటార్ సైకిల్‌పై వెళుండగా ట్రక్కు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సర్దార్ కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ తదితర నాయకులు ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దేవాలయానికి కిలో వెండి బహుకరణ

వెల్దండ : మండల పరిధిలోని శిలోనిబావి తండాలో నూతనంగా నిర్మిస్తున్న గిరిజనుల ఆరాధ్య దైవం అయిన మున్నాసాత్ దేవాలయనికి వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్‌యాదవ్ కూతురు తన్విక పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కిలో వెండిని బహూకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు తన కూతురి చేతుల మీదగా కిలో వెండిని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూపతిరెడ్డి, ఎంపీపీ విజయ, వైస్ ఎంపీపీ శాంతి, జడ్పీటీసీ విజితారెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్, మండల రైతు సమితి అధ్యక్షులు భాస్కర్ రావు, నాగులు నాయక్, వెంకటేష్, మల్లయ్య, టాక్య ఉన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా అప్పాజీపల్లి



తిమ్మాజిపేట : మండలంలోని అప్పాజీపల్లి గ్రామపంచాయతీ ఉత్త మ గ్రామ పంచాయతీగా ఎంపికైం ది. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన సర్పంచ్ జల్లి తిరుపత మ్మ, పంచాయతీ కార్యదర్శి సంధ్యల ను ప్రభుత్వ విప్ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ వారిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను వినియోగించుకొని గ్రామాల్లో అన్ని రకాల అభివృద్ధి పనులను సర్పంచి అధికారుల సహకారంతో పూర్తి చేశారు. దీంతో తమ గ్రామ పంచాయతీగా జిల్లా అధికారులు ఎంపిక చేసి పంద్రాగస్టు వేడుకలు సందర్భంగా ఇరువురికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కాగా తహసిల్దార్ కార్యాలయంలో గత కొన్నాళ్లుగా సేవలందిస్తూ తమ సమస్యలపై వచ్చిన ప్రజలకు సవివరంగా సమాధానం ఇస్తూ కిందిస్థాయి అధికారులను సమన్వయం చేయడంలో విశేష కృషి చేసిన డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వర్ రెడ్డికి ప్రశంసా పత్రం అందజేసి ఆయనను అభినందించారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎంపికై జిల్లా అధికారులచే ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గ్రామపంచాయ తీగా అప్పాజీపల్లి ఎంపిక కావడం ఉత్తమ అధికారులుగా ఎంపికైన అధికారుల కు మండల ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

కార్యదర్శి తొలగింపు నిర్ణయం సరియైనది కాదు

బిజినేపల్లి : టీయూడబ్ల్యూజే ఐజేయూ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న గిరిజనుడిని మాత్రమే తొలగించి అగ్ర కులానికి చెందిన అధ్యక్షుడిని తొలగించకుండా ఏకపక్ష నిర్ణయం సరియైనది కాదని దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిగళ్ళ సుదర్శన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా అగ్రకులానికి చెందిన ఓ నాయకుడు వచ్చి, సభల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ఉక్కుమ్ జారీ చేశారు. నేను చెప్పేదే ఫైనల్ దానికి ఎవరు అడ్డుపడిన వారి పైన క్రిమినల్ కేసులు బుక్ చేయిస్తానని టీయూడబ్ల్యూజే ఐజేయూ సభ్యులకు వార్నింగ్ జారీ చేశారు. యూనియన్‌లో అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణి యూనియన్ ప్రమాదమని తీరు మార్చుకొని అన్ని వర్గాల వారికి స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టు నాయకులు మహేష్ నరసింహ పాల్గొన్నారు.



మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్

జోగులాంబ గద్వాల : స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశం కోసం పాటుపడాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐడీఓసీ సముదాయంలో కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితం కారణంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, జెడ్పీ సీఈఓ ముసాయిదా బేగం, జిల్లా అధికారులు, జిల్లా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

దేశభక్తి కలిగి ఉండాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేటటౌన్ : ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండి దేశ, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, ఏఓ నర్సింగరావు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలను ఆలపించారు. మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్, పద్మ , నలిని, ప్రిన్సిపాల్, ప్రజాప్రతినిదులు, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



జోగులాంబ గద్వాల : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల పట్టణం తూర్పుగోదావరి పల్లి కాలనీలోని బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ లో జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయ వంతమైంది. ఈ సందర్భంగా దాదాపు 25 మంది ఉపాధ్యాయులతో పాటు పాఠశాల డైరెక్టర్ ఎస్. సంజీవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ టీ. సౌజన్య విద్యార్థుల తల్లిదండ్రులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ వేణిమా తేజశ్రీ సారథ్యంలో విజయవంతంగా ముగిసింది. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత, ప్రమాదాలు సంభవించిన సమయంలో చాలా మందిరక్తం కోసం పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలా రక్తదానం చేయడంతో ఎంతోమందికి ప్రాణదానం చేసిన వారవు తారన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం



నారాయణపేటటౌన్ : రూరల్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం హర్షణీయమని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం దాదాపు 45 మంది పోలీసులుతో నూతనంగా రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో క్రైమ్ చాలా తగ్గిందని పేర్కొన్నారు. ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాన్యులకు ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపుతున్నారని తెలిపారు. 25 గ్రామాలకు సంబంధించి రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సునీల్‌కు ఘన సన్మానం



మల్దకల్ : బిజ్వారం గ్రామానికి చెందిన ఎస్.సునీల్ ఇటీవలే ఎస్సై పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి ఎస్సైగా ఉద్యోగం సంపాధించారు. మంగళ వారం ఆయన చదివిన బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎస్సై సునీల్‌ను తమ పాఠశాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ నేను చదివిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. నా విజయానికి కారణమైన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎప్పటికి మర్చిపోలేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



అయిజ : మండలపరిధిలోని కట్టకింద తిమ్మప్పస్వామి దేవాలయం ప్రధానరోడ్డులో జెడ్పీటీసీ నిధుల నుంచి పది లక్షలతో చేపడ్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, మంగళ వారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో సీసీరోడ్డు పనులను పూర్తి చేసి శ్రావణ మాసంలోగా అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భర్త పుష్ప నరసింహా రెడ్డి, అయిజ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చిన్న దేవన్న , సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు ఖండన

- జోగుళాంబ గద్వాల్ , నారాయణపేట పోలీస్ అసోసియేషన్

జోగులాంబ గద్వాల/ నారాయణపేటటౌన్ : పోలీస్ డిపార్ట్మెంట్‌పై పోలీస్ అధికారుల మనోభావాలు దెబ్బతిసే విధంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ అసోసియేషన్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించింది. "100 రోజులలో మా ప్రభుత్వం వస్తుందని, పోలీసుల గుడ్డలు ఊడదీసి కొడతా! డైరీలో పోలీసుల పేర్లు రాసుకొని పెట్టుకున్న" అని అనడం చాలా దురదృష్టకారం అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ పై చేసిన వ్యాఖ్యాల పట్ల ఆత్మ విమర్శన చేసుకోవాలని సూచించారు. సమాజంలోశాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాలను అదుపు చేయడంలో తెలంగాణ పోలీసులు దేశంలో అత్యున్నత గుర్తింపు ఉన్న విషయాన్నీ ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.

చిట్టెం నర్సిరెడ్డి వర్థంతి వేడుకల్లో నాయకులు

ఊట్కూర్ : ధన్వడలో మంగళవారం నిర్వహించిన స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి వర్థంతిలో వేడుకల్లో ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ , అరవింద్ కుమార్ ,మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, చిన్న పొర్ల ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి, ఊట్కూర్ ఉప సర్పంచ్ హిబాద్ తుల్ రెహమాన్ , మండల నాయకులు లక్ష్మారెడ్డి , నారాయ ణరెడ్డి , భాస్కర్ రెడ్డి , ఎస్ ఎం షకీల్, జమీర్ అలీ , కతలప్ప తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక ..



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం గట్టు మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీని విడిచి నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుచుట కు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో పెద్ద నరసప్ప వాల్మీకి సంగం అధ్యక్షుడు, చిన్న కర్రెప్ప, హనుమంతు, తాయప్ప, హనుమంతు, తిమ్మప్ప, హెూటల్ దనేయెల్, మౌలలి, మకల వెంకటేష్, శివప్ప, హుస్సేన్ సభా, రాజ వలి, మహేష్, సల్మాన్, వీరన్న, నర్సింహులు, రవి, దినకర్, నర్సయ్య, కర్రెప్పా, సమెల్లు, ఆంజనేయులు, గుండన్న, డబ్బున్న, నాగేంద్ర, శివరాజ్, లింగన్న, చికప్ప, నర్సింహులు రమేష్ నాగరాజు వీరితోపాటు దాదాపుగా 150 మందికి పైగా కాంగ్రెస్, బిజెపి పార్టీలను విడిచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు వీరికి ఎమ్మెల్యే గారు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, శేషం పల్లి నర్సింహులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జోగులాంబ గద్వాల : భారతదేశ 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఉపసభాపతి డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల కవాతు నిర్వహించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉపసభాపతి మాట్లాడారు. ప్రతి పౌరుడు జాతి అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పనిచేసి దేశ, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ ఉపసభాపతి టీ. పద్మారావు గౌడ్ అన్నారు.దేశ, రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమమే పరమావధిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. పశుసంవర్ధక శాఖ, అటవీ శాఖ, భారీ నీటిపారుదల, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, విద్య, ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపాలిటీ తదితర శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ శాఖల లో పనిచేసే ఉద్యోగుల విశిష్ఠసేవలకుప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఉపసభాపతి , కలెక్టర్, ఎస్పీ, ఎమెల్యేలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సరిత,కలెక్టర్ వల్లూరు క్రాంతి,ఎస్పీ సృజన, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , డాక్టర్ అబ్రహం, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలోస్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే , ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ప్రతి పౌరుడికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్ , కౌన్సిలర్స్ గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, గద్వాల మండల అధ్యక్షుడు రాముడు, గద్వాల టౌన్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంజి మధు, సింగిల్ విండో, రైతు బంధు సమితి, వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఆలయం కమిటీ డైరెక్టర్స్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ యువజన కాంగ్రెస్ తలపెట్టినటువంటి "శక్తి సూపర్ షి" అనే కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా లోని ప్రతిభావంతమైన యువతులను సన్మానించి వారిచే జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు వీరు బాబు, వెంకటేష్ , ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ..

జోగులాంబ గద్వాల జిల్లా పాత బస్టాండు బజారు లోడింగ్, అన్లోడింగ్ హమాలీ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా నాయ కులు ఉప్పేరు నరసింహ, హమాలీ సంఘం నాయకులు కొత్తపల్లి నర్సింహులు, మజ్జిగ ఆంజనేయులు , రఘు , బాలు, దేవన్న , బాలరాజు , తిరుపతన్న, పర్శ, భాస్కర్ , లక్ష్మన్న , వెంకటేశ్, గజేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సమితి ఆధ్వర్యంలో ..

తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లాపార్టీ కార్యాలయంలో భారత స్వతంత్ర్య దినోత్సవ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జన సమితి జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జన సమితి నాయకులు వీరభద్రప్ప ,వీరేష్ , విద్యార్థి జన సమితి ప్రధాన కార్యదర్శి మహబూబ్ పాషా, రాజు, విద్యార్థి సంఘ నాయకులు వివిధ మండ లాల నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల అధికారులు జెండావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీసమ్మ, పోలీస్ స్టేషన్లో ఎస్సై బాలరాజు, గ్రామపంచాయతీ పరిధిలో రేఖ, వ్యవసాయ కార్యాలయంలో సురేఖ, తహసీల్దార్ కార్యాలయంలో జయంతి, ప్రభుత్వ పాఠశాలలోనూ ఘనంగా నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలను విద్యార్థులు ర్యాలీగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దేవన్న , ఎంపీడీవో రమణారావు , మండలంలోని అన్ని గ్రామాల్లోనూ జెండాను ఆవిష్కరించారు.

మానపాడు మండలంలో ..

మండల కేంద్రంలో ఎంపీపీ కోట్ల శేఖర్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలోనూ జెండాను ఆవిష్కరించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ..

77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో .. ఎమ్మెల్యే అబ్రహం జెండాను ఆవిష్కరించారు. అల్లంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు , అధికారులు సమక్షంలో పోలీస్ శాఖ గౌరవ వందనం అనంతరం జెండావిష్కరణ చేశారు.

గట్టు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయం, మహిళా సమైక్య భవనం, కేజీబీవీ ,పోలీస్ స్టేషన్ , విద్యుత్ సబ్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాలలతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, బ్యాంకులు, గ్రామపంచాయతీ కార్యాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్, తహసీల్దార్ రాజులతో పాటు జెడ్పీటీసీ బస్సు శ్యామల, హనుమంతు నాయుడు , చైర్మన్ వెంకటేష్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్ట్, ప్రభుత్వ కార్యాలయాలు, మండలంలోని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ కోర్టు నందు జడ్జీ కమలాపురం కవిత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ మనోరమవెంకటేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై , ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓఅశోక్ కుమార్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ కమలాపురం కవిత జాతీయ జెండాను ఆవిష్కరించి, న్యాయవాదులు, విద్యార్థులు, కోర్టు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ వసంత్, ఏజీపీ నరసింహులు, న్యాయవాదులు శ్రీధర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఈదుర్సాబ్, తిమ్మారెడ్డి, సురేష్ కుమార్, నాగరాజ్ యాదవ్, ఆంజనేయులు, అడ్డాకుల మధు, కిషన్ రావు, వెంకటేష్, అఫ్రోజ్ , మధుసూదన్, గజేందర్ గౌడ్, షేక్ హుస్సేన్, కోర్టు సిబ్బంది సురేష్, శర్మ, రాధాబాయి, భారతి, అశోక్, సాయి, వీరేష్ పాల్గొన్నారు.

మల్దకల్ : మండలకేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీపీ వై రాజారెడ్డి, తహసీల్దార్ హరికృష్ణలు జాతీయ జెండాను ఆవిష్క రించారు. అలాగే మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, ప్రభుత్వ ఆసుపత్రిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 75 ఆకారంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ఈ నెల 9 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నరు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, సర్పంచ్ యాకోబ్, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో జి కృష్ణయ్య, సూపర్డెంట్ పెద్ద నరసన్న, ఎంపీ ఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏపిఎం సాంబశివ, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటన్న, కోఆప్షన్ మెంబర్ హైదర్ సాబ్, బీఆర్ఎస్ నాయకులు సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, మ హేష్, ఆంజనేయులు, ప్రభాకర్, తిమ్మరాజు , ఎంపీడీవో జీ కృష్ణయ్య ,ఎంపీ ఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి , ఏపీవో స్వామి, టీ ఏ అనూష , గ్రామ కార్యదర్శి మహబి , డాక్టర్ స్వరూపారాణి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటటౌన్ : భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండావిష్కరణకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా చైర్పర్సన్ వాటికి సునీత లక్ష్మారెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళా చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కే. వనజమ్మ ఆంజనేయులు గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్,ఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రాంచందర్, డీఎస్పీ , జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వర రావు, సీఐ లు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి , జనార్ధన్, రమ్ లాల్, ఆర్ఐ శేఖర్ బాబు, ఎస్సై లు సునీత, రమేష్, శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ శివ శంకర్, ఇందిర, అర్మడ్ రిజర్వు పోలీసులు, ఎస్బి, డీసీఆర్బీ, డీపీఓ, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాజాపూర్‌లో..

మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుగంధమ జగన్మోహన్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు కోట్ల జగన్మోహన్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీ శేఖర్, ప్రభాకర్, ఉప సర్పంచ్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకప్ప, సత్యనారాయణ, శోభారాణి ,విజయ్ కుమార్, హెచ్ భాను ప్రకాష్, లక్ష్మణ్ , మధుసూదన్, మాధవి, నిర్మల, శిరీష ,కృష్ణవేణి, మాణిక్యప్ప,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భవన్లో ..

హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందెన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాములు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రజా గాయకుడు, యుద్దనౌక గద్దర్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ..

నారాయణపేట జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పళ్లరోడ్డులోని వడ్డెర సంఘం కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్రమంజలి దత్తు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు ఎర్రమంజలి సత్యమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు నిరజెంత వెంకట్రాములు, ఉపాధ్యక్షులు పందికొట్టి వెంకట్రాములు, ఎక్లాస్పురం రాజు, ప్రధాన కార్యదర్శి వేముల గంగాధర్, ముఖ్య సలహాదారులు ఎర్రమంజలి ముక్తాలయ్య, వల్లపు లక్ష్మయ్య ,మహిళా కన్వీనర్ మాసనమ్మ, సహకార దర్శి కౌసన్ పల్లి హనుమంతు, బైరంకొండ రాములు, ఫోటోగ్రాఫర్ లక్ష్మణ్, మిడిచింత వెంకటప్ప ,కృష్ణయ్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కుల సంఘాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్వ : నర్వ మండల వ్యాప్తంగా పంద్రాగస్ట్ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, మహనీయుల విగ్రహాల వద్ద, వివిధ కాలనీల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జయరాములు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజ గణేష్, సహకార సంఘం వద్ద చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కురుమయ్య, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. మల్లేష్, జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం రాజేష్, ప్రైవేటు పాఠశాలలలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు హనుమంత్ రెడ్డి, సత్యం, రాయికోడు అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్, ఆయా గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఊట్కూర్ : మండలకేంద్రంతో పాటు మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలలు, కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని వేదిక భవనంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లను బీఆర్ఎస్ నాయకులు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ ఈవో కల్పన , బీఆర్ఎస్ నాయకులు ఈ ర్షద్ ఆడెం సలీం గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ..

ధన్వాడ : మండలంలోని గోటూరు గ్రామంలో బస్టాండ్ కూడాలీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీ నారాయణ రెడ్డి పూలమాల వేయగా గౌరవ ఎంపీటీసీ కొండమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌరవ వెంకట్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సుక్కల రాజ్ కుమార్ , సంఘం సభ్యులు, నాగార్జున రెడ్డి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తమ్మప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలకల పంపిణీ..

తోళ్లగుట్ట ,ఆకుమర్రి తండాలో ప్రజలకు నిరంతరంగా పనిచేస్తున్న గ్రామ సర్పంచ్ ,ఆకుమర్రి తండా పాఠశాల విద్యార్థులకు పలకలు, కంపాక్స్‌లు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ గోపాల్ నాయక్ ,ఉప సర్పంచ్ రాము నాయక్ ,మరియు గ్రామ కార్యదర్శి సత్యనా రాయణ స్కూల్ హెడ్ మాస్టర్ సునంద, తులసి రాం,సంపత్, గ్రామస్తులు గంగ్యా నాయక్, రాములు నాయక్ , శంకర్ నాయక్ పండు నాయక్ ,రామ్ చందర్ ,మాల్యా నాయక్ పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మరికల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నూతన తహసీల్దార్ సునీత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీస్ శాఖ కార్యాలయంలో సీఐ రాజేందర్ నాయక్ ,ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది జెండా విష్కరణలో పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీ కల రాజ వర్ధన్ రెడ్డి, ఎంపీడీవో యశోదమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచా యతీ కార్యాలయంలో సర్పంచ్ కె గోవర్ధన్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, యువకమండలి కార్యాలయంలో యువకు మండల అధ్యక్షులు రవికుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి , ఎంపీపీ రవికుమార్, ఎంపీడీవో యశోదమ్మ, ఎంపీ ఓ బాలాజీ, ఎంపీటీసీ సీమ గోపాల్, సుజాత శ్రీనివాసులు, కో ఆప్షన్ నెంబర్ మతిన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రిష్ణా : మండల కేంద్రంతో పాటు మండలంలోని కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయితీలు, స్వచ్ఛంద సంస్థల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో పూర్ణిమా పాటిల్, అధికారులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



జోగులాంబ గద్వాలలో..



జోగులాంబ గద్వాలలో..



అలంపూర్‌లో..



మల్దకల్‌లో..



ఉండవల్లిలో..



గట్టులో..



నారాయణపేటటౌన్..



క్రిష్ణాలో..



మరికల్‌లో..



ధన్వాడలో..



నారాయణపేటటౌన్‌లో..